సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

కూలీల హక్కుల రక్షణకు సామాజిక తనిఖీ

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి
- వీర్నపల్లిలో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక

వీర్నపల్లి, జూన్ 15: నిధులను పారదర్శకంగా వినియోగించడంతోపాటు కూలీల హక్కుల రక్షణకు సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. వలసలు నివారించి పనులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వహిస్తున్నదన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పనులు కల్పించడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. సామాజిక తనిఖీతో జవాబుదారీతనం పెరుగుతుందని, తప్పులు జరగడానికి వీలులేదన్నారు. నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండలంలో 2023-2024 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీ చేపట్టారు. మొత్తం రూ.5.72కోట్ల పనులు చేపట్టగా, ఉపాధిహామీ ద్వారా రూ.5.13కోట్లు, పీఆర్ శాఖ రూ.59లక్షల పనులు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల వారీగా తనిఖీ బృందాలు నివేదికలను చదివి వినిపించారు. మాస్టర్ దిద్దుబాట్లు చేసినందుకు రూ.23వేల జరిమానా విధించారు. ఇక్కడ ఎంపీపీ మాలోత్ భూల, విజిలెన్స్ అధికారి రామారావు, అంబుడ్స్‌మెన్ రాకేశ్, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ అరుణ్, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో నరేశ్‌కుమార్, పీఆర్ డీఏఈ శ్రీనివాస్, ఏఈ వెంకన్న, అదనపు కార్యక్రమ అధికారి శ్రీహరి, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వేధింపుల నివారణ దినోత్సవం

సిరిసిల్ల టౌన్, జూన్15: జిల్లా కేంద్రంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో శనివారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వయోధికుల వేధింపుల అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సీనియర్ సిటిజన్ సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, డాక్టర్ జనపాల శంకరయ్య, తదితరులు ఉన్నారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

బోయినపల్లి, జూన్ 15: బూర్గుపల్లి గ్రామానికి చెందిన గంగిపల్లి తిరుపతి (40) ఉపాధి కోసం 18ఏండ్లుగా దుబాయి వెళ్తున్నాడు. పది రోజుల క్రితం దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ క్రమంలో శనివారం అతడి మృతదేహం స్వగ్రామమైన బూర్గుపల్లికి చేరుకోగా, కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారు. కాగా, తిరుపతి కి భార్య లావణ్య, కూతురు అక్షిత, కుమారుడు అక్షయ్ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

'తెర'మరుగు

- వేములవాడలో మూతపడుతున్న థియేటర్లు
- గత పదేండ్లలో రెండు టాకీసులు క్లోజ్
- పెరిగిన సాంకేతికత.. ప్రేక్షకుల సంఖ్య తగ్గడమే కారణం
- దెబ్బతింటున్న చిన్నతరహా ఉపాధి కేంద్రాలు

వేములవాడలో ఇటీవల తొలగించిన శ్రీ రాజరాజేశ్వర సినిమా టాకీస్ ఇదే

రాజన్న సన్నిధికి ప్రతినిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఒకప్పుడు వేములవాడకు వచ్చే భక్తులు తప్పనిసరిగా సినిమా చూసే ఆనవాయితీ ఉండేది. ప్రస్తుతం పెరిగిన సాంకేతికతతో ప్రతిఒక్కరికి ఆండ్రాయిడ్ ఫోన్ ఉండడంతో సినిమాలు చూసే వారి సంఖ్య కూడా రోజురోజుకి తగ్గిపోతున్నది. ఓటీటీ ద్వారా ప్రేక్షకుల వద్దకే సినిమాలు రావడంతో వెండితెరలు కాస్త కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. పెరిగిన సాంకేతికత.. ప్రేక్షకుల సంఖ్య తగ్గడంతో గత పదేండ్లలో వేములవాడలో రెండు టాకీసులు మూతపడ్డాయి. దీంతో తమకు ఉపాధి లేకుండా పోతోందని చిన్నతరహా ఉపాధి కేంద్రాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు.

– వేములవాడ, జూన్ 15

వేములవాడ పుణ్యక్షేత్ర పట్టణంలో ఒకప్పుడు ప్రకాశ్, గోకుల్, శ్రీ రాజరాజేశ్వర, శివరామకృష్ణ సినిమా టాకీసులు ఉండేవి. దాదాపు 45 ఏళ్ల క్రితమే ప్రకాశ్ టాకీస్ కాస్త మూతపడింది. అప్పటి వరకు ప్రేక్షకులను అలరించిన గోకుల్ టాకీస్ కూడా 2009లో మూగబోయింది. ప్రస్తుతం తాజాగా శ్రీ రాజరాజేశ్వర టాకీస్‌ను భాగస్వాములు ఇటీవలే తొలగించారు. కరోనా తర్వాత పూర్తిగా సినిమా వైపు ప్రజలు వెళ్లే పరిస్థితులు కనిపించకపోవడంతో ఆదరణ తగ్గిపోయింది. 1988 లో ప్రతిధ్వని అనే సినిమా ద్వారా శ్రీ రాజరాజేశ్వర టాకీస్ వేములవాడ ప్రాంత ప్రజలను అలరింపజేసింది. 36ఏండ్లపాటు సినీ ప్రేక్షకులను అలరించిన రాజరాజేశ్వర టాకీస్ ప్రస్తుతం కనుమరుగైంది. ప్రస్తుతం ఇక వేములవాడలో ఒక్క శివరామకృష్ణ టాకీస్ మాత్రమే మిగిలి ఉంది. సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోలేక, ఇటు ప్రేక్షకులను ఒప్పించలేక ఈ థియేటర్ కూడా సతమతమవుతోంది.

దెబ్బతింటున్న ఉపాధి..

టాకీస్‌లో నలుగురికి ఉపాధి కూడా ఉండేది. వాహనాల పార్కింగ్, చిరు దుకాణాలు ఉండేవాటితో పాటు అందులో పని చేసే వారు కూడా దాదాపు పది మంది వరకు ఉండేవారు. ఇలా టాకీస్‌లు కనుమరుగవుతుండగా, ఇటాంటి వారికి ఉపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పెరిగిన సాంకేతికతతో ఆండ్రాయిడ్ మొబైల్ ప్రతి ఒక్కరికి ఉండడంతో సినిమా ప్రాధాన్యత తగ్గింది. సినిమా చూసేవారి సంఖ్య కూడా రోజురోజుకి తగ్గిపోతున్నది.

ప్రేక్షకుల సంఖ్య తగ్గుతోంది

40ఏళ్లుగా టాకీస్‌లోనే పని చేస్తున్న. ఒకప్పటికి ఇప్పుడు సినిమా చూసే వారి సంఖ్య బాగా తగ్గింది. సెల్‌ఫోన్ల ద్వారా టాకీస్‌కు వచ్చి సినిమా చూడాలనే ఆసక్తిని భక్తులు కోల్పోయారు. రోజు రోజుకూ ప్రేక్షకులు తగ్గిపోతుండగా, థియేటర్ల నిర్వహణ భారంగా మారుతుంది.

– రమేశ్ మేనేజర్ వేములవాడ

ఎములవాడకస్తే సినిమా చూసేవాళ్లం

వేములవాడలో మా చుట్టాల వాళ్ల ఇంటికి సెలవుల్లో వస్తే తప్పనిసరిగా రాజరాజేశ్వర టాకీస్‌లో సినిమా చూసే వాళ్లం. సరిగ్గా 20 ఏండ్ల క్రితం సెలవుల కోసం వచ్చినప్పుడు అబ్బాయిగారు సినిమా చూసిన. థియేటర్ లేకుండా పోవడం నన్ను ఆశ్చర్యాన్ని గురిచేసింది.

– రాజేంద్రప్రసాద్, కరీంనగర్

భక్తులు వచ్చి వెళ్తున్నరు

వేములవాడ రాజన్న దర్శించుకునేందుకు వస్తున్న భక్తులు దర్శనం పూర్తవుగానే తిరిగి వెళ్తున్నరు. వచ్చే భక్తులకు ఫోన్లు ఉండడంతో టాకీస్‌కి వెళ్లి సినిమా చూడాలనే ఆసక్తి తగ్గింది. ఉన్న కాస్త సమయాన్ని ఫోన్‌లోనే గడిపి తిరిగి పోతున్నరు.

– సాయి, అద్దె గదుల నిర్వాహకుడు (వేములవాడ)

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, జూన్ 15: సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. గత వారం రోజుల్లో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల వివరాలను శనివారం ఆయన ప్రకటన ద్వారా వెల్లడించారు. లోన్ యాప్, లాటరీ, పార్ట్‌టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేరుతో మెసేజ్‌లు రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మన ప్రమేయం లేకుండా ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాలో పూర్తి వ్యక్తిగత సమాచారం అందుబాటులో ఉంచకూడదన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న నగదు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు.

వాహనాల తనిఖీ

బోయినపల్లి, జూన్ 15: కొదురుపాక అడ్డ రహదారిలో శనివారం రాత్రి ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ వాహనాల తనిఖీ చేపట్టారు. మైనర్లు వాహనాలు నడిపితే కొత్త చట్టం ప్రకారం కేసులు తప్పవని హెచ్చరించారు. అనంతరం కొదురుపాకలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో తనిఖీలు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

సంఘాలు-కార్యవర్గాలు

వేములవాడ రూరల్, జూన్ 15: లింగంపల్లి గ్రామంలో కరీంనగర్ డెయిరీ పాలకవర్గం ఎన్నికలను శనివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా మంతె మల్లయ్య, సభ్యులుగా సామ లచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, ఆకుల శ్రీనివాస్, గాజుల తిరుపతి, సామ తిరుపతిరెడ్డి, జోగినిపల్లి ఎల్లయ్య, లచ్చిరెడ్డి, తిరుపతిరెడ్డిని కార్యదర్శి చంద్రగిరి శ్రీకాంత్, సూపర్‌వైజర్ మల్లేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

వేములవాడ రూరల్, జూన్ 15: రుద్రవరంలో ముదిరాజ్ సంఘ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తునికి మధు, ఉపాధ్యక్షుడిగా బొమ్మ మల్లేశం, కార్యదర్శిగా బోనగిరి మహేశ్, రైటర్‌గా తునికి నరేశ్, సభ్యులుగా తునికి స్వామి, తునికి నాగయ్య, బొమ్మ పరశురాం, పరశురాములు, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

కోనరావుపేట, జూన్ 15: పల్లిమక్తలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాయిని ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కదిరె ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అలిపిరి అంజిరెడ్డి, సలహాదారులుగా అనందరెడ్డి, కోశాధికారిగా కదిరి దుర్గారెడ్డి ఎన్నికయ్యారు.

పదోన్నతి కల్పించాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 15: అర్హత కలిగిన ఎస్‌జీటీలకు పదోన్నతి కల్పించాలని సెకండ్ గ్రేడ్ టీచర్ సంఘం నాయకుడు కులేరి ప్రేమ్‌సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గుండారంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లను ధరించి ఎస్‌జీటీ ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఇక్కడ ఉపాధ్యాయులు పప్పుల శ్రీనివాస్, కవిత, పద్మ, తదితరులు ఉన్నారు.

ప్రమాదబీమా చెక్కు అందజేత

వేములవాడ, జూన్ 15: వేములవాడ పట్టణానికి చెందిన చింతలతనం రాజలింగం ఇటీవల మృతి చెందాడు. ఈ క్రమంలో రాజ లింగం ది గాయత్రీ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వేములవాడ బ్రాంచ్ లో ఖాతాదారుడు. బ్యాంక్ సేవింగ్ ఖాతాపై లక్ష రూపాయల బీమా ఉన్నందున నామిని అయిన ఆయన కుమారుడు లింగమూర్తికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం చెక్కు అందించా రు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, బ్యాంకు ఏజీఎం సీహెచ్ వంశీ కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ గజేంద్ర, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జీఎం

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

REAL ESTATE

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

CHANGE OF NAME

★By this deed I, VELAGANDULA JYOTHI W/O VELAGANDULA MURALI R/o H.No. 10-165, Dharmapuri Village & Mandal, Jagtial District, my Son VELAGANDULA HIMESH MADHAV (New Name) S/O VELAGANDULA MURALI, Age 12 Years Minor, lately Called VELAGANDULA MADHAV (Old Name) S/O VELAGANDULA MURALI, Solemnly declares:
NTK-319914

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

రోడ్డుపైనే స్తంభాలు

- డ్రైనేజీ నిర్మాణాలు, స్తంభాల షిఫ్టింగ్ లేకుండానే ఇష్టారాజ్యంగా పనులు
- ఇళ్లలోకి వర్షపు, డ్రైనేజీ నీరు
- ఆందోళనలో బస్వాపూర్ గ్రామస్తులు

విద్యుత్ స్తంభం తరలించకుండానే చేపట్టిన రోడ్డు పనులు

సిరిసిల్ల రూరల్, జూన్ 15: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌లో రోడ్డు పనులు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. బద్దెనపల్లి నుంచి రామోజీపేట వరకు డబుల్ రోడ్డు మంజూరైంది. ఇటీవలే రోడ్డు పనులు తుదిదశకు చేరాయి. రోడ్డు పనులు చేపట్టే ముందే విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్, డ్రైనేజీ పనులు చేయాల్సి ఉన్నా.. అవేమి పట్టించుకోకుండా రోడ్డు పనులు చేపట్టారు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై స్తంభాలు ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. అదే విధంగా డ్రైనేజీ పనులు చేపట్టకపోవడంతో పాత డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరుతున్నాయి. ఇది ఇలా ఉండగా, గత శుక్రవారం కురిసిన వర్షంతో డ్రైనేజీ నీరు, వరద పలు ఇళ్లలోకి చేరడంతో తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ కిరణ్‌ను వివరణ కోరగా, కేంద్ర ప్రభుత్వ నిధులతో రోడ్డు పనులు చేపట్టామని, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులను రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలే చూసుకోవాలన్నారు. డ్రైనేజీ నిర్మాణం, స్తంభాల తరలింపునకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు.

ఇటీవల వర్షం పడడంతో కాలనీల్లోకి చేరిన వర్షపు నీరు

నులిపురుగులను నిర్మూలిద్దాం

ముస్తాబాద్, జూన్ 15: నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోతుగల్ పీహెచ్‌సీ వైద్యాధికారి గీతాంజలి కోరారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనపై మండల పరిషత్ కార్యాలయం లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. నులిపురుగుల నివారణతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు చిన్నారులకు వేయించాలన్నారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేందర్, సీహెచ్‌వో యాదగిరి, ప్రసాద్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

'బెస్ట్ అవైలబుల్ స్కూల్'లో ప్రవేశానికి ఎంపిక

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

కలెక్టరేట్, జూన్ 15: బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ఒకటో తరగతిలో ప్రవేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో విద్యార్థుల తల్లిదండ్రులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డా వినోద్‌కుమార్, డీఈవో రమేశ్‌కుమార్ సమక్షంలో లాటరీ తీశారు. ఇంగ్లిష్ మీడియం (నాన్ రెసిడెన్షియల్) లో ప్రవేశాల కోసం 138 దరఖాస్తులు రాగా, 46సీట్ల కోసం విద్యార్థులను ఎంపిక చేశారు. వెయిటింగ్ లిస్టు 15మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల చిన్నబోనాల బీ జాక్వెలిన్, సహాయక ఎస్సీ సంక్షేమఅధికారి ఎం విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రుల ఉన్నారు.

అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి సాయం

ఇల్లంతకుంట, జూన్ 15: పెద్దలింగాపూర్‌కు చెందిన శనిగరం మల్లయ్య మూడు రోజుల క్రితం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ గొడిసెల జితేందర్‌గౌడ్ శనివారం పరామర్శించారు. మల్లయ్య కొడుకు చంద్రయ్యకు రూ.5వేలు, 50కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ మీసరగండ్ల అనిల్, గన్నేరం నర్సయ్య, రేగుల భిక్షపతి, ల్యాగల భాగయ్య, ఎలవేని రమేశ్, రాజు, మల్లేశం, లచ్చయ్య, కొంరయ్య, మహేశ్, చంద్రయ్య ఉన్నారు.

వికాస్‌లో క్యాంపస్ డ్రైవ్

సిరిసిల్ల టౌన్, జూన్15: జిల్లా కేంద్రంలోని వికాస్ డీగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ విజయవంతమైంది. అజాస్ సాఫ్ట్‌వేర్, ఐటీ సోల్యూషన్స్, ట్రెడ్స్ ఐటీ సోల్యూషన్స్, యాక్సిక్ బ్యాంక్ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలో కళాశాలకు చెందిన 55మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం గుగ్గిళ్ల జగన్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసి అభినందించారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

చిన్నారులతో అక్షరాలు దిద్దిస్తున్న అంగన్‌వాడీ టీచర్

వేములవాడ, జూన్ 15: బడిబాట కార్యక్రమంలో భాగం గా ఐసీడీఎస్ సీడీపీవో ఎల్లయ్య ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ కనక మ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కండేయనగర్, మార్కెట్ ఏరి యా, సుబ్రహ్మణ్యనగర్, బాలానగర్ మహాలక్ష్మి వీధి గల అంగన్‌వా డీ కేంద్రాల్లో శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు కే జ్యోతి, రజిత, సరోజన, మోక్షరాణి శ్రీదేవి, బాలింతలు, గర్భిణులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

కోనరావుపేట, జూన్ 15: ధర్మారం, మల్కపేట, నిజామాబాద్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించారు. ఇక్కడ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కనకమ్మ, టీచర్లు, చిన్నారులు ఉన్నారు.

వానలు పడాలని కప్పతల్లి ఆట

మంగళపల్లిలో కప్పతల్లి ఆట ఆడుతున్న చిన్నారులు

కోనరావుపేట, జూన్ 15: వానలు పడాలని కోరుతూ శనివారం మంగళపల్లి గ్రామంలో చిన్నారులు కప్పతల్లి ఆట ఆడారు. తొలకరించి మురిపించి వానలు పడకపోవడంతో చిన్నారులు రోకలికి కప్పను కట్టుకుని ఇంటింటా తిరిగారు. కప్పతల్లి, కప్పతల్లి కడుపు నిండే.. వర్షాలు పడాలి వానదేవుడా.. అంటూ పాటలు పాడారు. గ్రామస్తులు చిన్నారులపై బిందెళ్లతో నీళ్లు పోశారు. అనంతరం గ్రామంలోని దేవాయలయాల్లో జలాభిషేకం నిర్వహించారు.

విద్యాశాఖకు మంత్రి కరువు

ఇల్లంతకుంట, జూన్ 15: కాంగ్రెస్ పాలనలో అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారు గానీ.. విద్యాశాఖకే కరువైయ్యారని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బుర్ర సూర్యగౌడ్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా.. విద్యాశాఖకు మాత్రం మంత్రి లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ గురించి ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ స్తంభాల సమస్య తీరేనా?

ఎల్లారెడ్డిపేట, జూన్ 15: బండలింగంపల్లిలో సుమారు 30మంది రైతులు విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం కొన్ని నెలల క్రితమే అర్జీ పెట్టుకున్నా సమస్య తీరడం లేదని వాపోయారు. వీటితోపాటు లూజ్ లైన్ సమస్య రైతులకు ప్రమాదంగా మారింది. సెస్ ఏఈ పృథ్వీని వివరణ కోరగా, దశల వారీగా మంజూరైన స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.

రక్తదానం చేయండి

ఎస్పీ అఖిల్ మహాజన్‌ను సన్మానిస్తున్న సొసైటీ బాధ్యులు

తెలంగాణ చౌక్, జూన్ 15: ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం.. నిండు ప్రాణాన్ని కాపాడినట్టేనని రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుడు ప్రయాకర్‌రావు పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని గతేడాది జిల్లా పోలీస్‌శాఖ ప్రథమస్థానంలో నిలవడపై శనివారం ఎస్పీ అఖిల్‌మహాజన్‌ను సన్మానించి, మాట్లాడారు. 2023 సంవత్సరంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో అత్యధికంగా 676యూనిట్ల రక్తం అందించినట్లు పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన ఎస్పీ అఖిల్‌మహాజన్ శాలువతో సత్కరించి, ప్రశంసాపత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఇక్కడ జిల్లా కోశాధికారి శివప్రసాద్, వేణుకుమార్, ఈసీ మెంబర్ సంగీతం శ్రీనివాస్, సభ్యులు భాస్కర్, తదితరులు ఉన్నారు.

కేక్‌లు కోసి.. స్వీట్లు పంచిపెట్టి..

సిరిసిల్ల రూరల్, జూన్ 15: మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నేత కోడి అంతయ్య జన్మదిన వేడుకలను తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని ప్రభుత్వ వయోవృద్ధాశ్రమం, పద్మనగర్ శివారులోని లగిశెట్టి శ్రీనివాస్ ట్రస్టు వృద్ధాశ్రమంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. ఇక్కడ ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, తాటికొండ చందు, కడారి నవీన్‌రెడ్డి, చిట్యాల ప్రకాశ్, నులిగొండ శ్రీనివాస్, ప్రశాంత్, సాయికృష్ణ, గుగ్గిళ్ల బాబు, పవన్‌రెడ్డి, కూర ప్రణయ్ గుప్తా, సాగర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

చందుర్తి, జూన్ 15: మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు శనివారం జడ్పీటీసీ నాగం కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ చౌక్ వద్ద కేక్ కట్ చేసి.. సీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సొంతపురి బాలకృష్ణారెడ్డి, అవారి రమేశ్, పెంట శ్రీకాంత్, నందు, జీవన్‌రెడ్డి, హరీశ్, అనిల్, మనోహర్, తదితరులు ఉన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ అంతయ్య, నాయకులు

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేస్తున్న ఎంపీపీ

ఇల్లంతకుంట, జూన్ 15: సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంతోపాటు కందికట్కూర్, జవారుపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఆయన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేసి, మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతోపాటు ఒక జత యూనిఫాం అందజేశామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేస